# విశాల భారతి


తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 12.01.2025 | 24 క్యారెట్లు 79,316.00 | కిలో వెండి 99,674.00 | 30°C | సంపుటి:3 | సంచిక:82

www.vishalabharati.com


## నన్ను క్షమించండి..



- మన సంస్కృతిని నేను అవమానిస్తానా..?
- నా ఉద్దేశం అది కాదు.. తప్పగా అనుకోవద్దు
- తెలంగాణ దావత్‌ను మిస్సవుతున్నానని చెప్పా
- అది అర్థం చేసుకోకుండా సోషల్ మీడియాలో రాద్ధాంతం
- నా మాటలు తప్పగా అర్థం చేసుకుని ఉంటే క్షమించండి
- తెల్ల కల్లు, మటన్ వ్యాఖ్యలపై దిల్‌రాజు వివరణ

..మిగతా 2 లో





# కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు

## పండుగ తర్వాత కొత్త మంత్రులు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు
- సంక్రాంతి తర్వాత కాంగ్రెస్‌లో చేరికల జోరు
- టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు
- త్వరలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటిస్తాం
- నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీల నియామకం
- నెలలోపు కార్పొరేషన్ పదవుల భర్తీ
- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

*తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ విస్తరణపై క్లారిటీ ఇచ్చారు. దాంతోపాటు కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు పీసీసీ చీఫ్. శనివారం మీడియాతో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ నిర్వహించారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు.*

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు. వచ్చే 20 ఏండ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని హైకమాండ్ గట్టి వార్నింగ్ ఇచ్చిందని తెలిపారు. ఈ నెల చివరి నాటికి పార్టీలో అన్ని కమిటీలను నియమిస్తామని తెలిపారు. కార్పోరేషన్ పదవుల భర్తీ నెలలోపు అయిపోతుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.

## కొండపోచమ్మ సాగర్‌లో పడి ఐదుగురు యువకులు మృతి

- ప్రాణం తీసిన ఈత సరదా
- సంక్రాంతి సెలవుల నేపథ్యంలో సరదాగా ఈతకు వెళ్లిన యువకులు
- తల్లిదండ్రుల శోకం వర్ణనాతీతం
- మృతులు హైదరాబాద్ ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తింపు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్




**విశాలభారతి, స్టేట్‌బ్యూరో:**
సిద్ధిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ డ్యాంలో సరదాగా ఈతకొట్టేందుకు వెళ్లిన

..మిగతా 2 లో

## రహదారులపై వాహనాల రద్దీ

- సంక్రాంతికి పల్లెబాట పట్టిన పట్నం వాసులు
- హైదరాబాద్ నుంచి గోదావరి జిల్లాల వైపు పెద్ద సంఖ్యలో జనం పయనం
- 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఫుల్ రష్
- టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్‌జామ్
- మెల్లగా ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న పోలీసులు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
సంక్రాంతి సెలవులు వచ్చాయంటే చాలు సొంతూళ్లకు పయనమవుతారు. ఈ క్రమంలో..హైదరాబాద్‌విజయవాడ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ నుంచి పల్లెలకు వాహనాలు బారులు తీరాయి. ప్రతీసారి ఉన్నట్లే భారీ వాహనాల రద్దీతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది.సంక్రాంతి సందర్భంగా సొంత ఊర్లకు పయనమైన వాహనాలతో టోల్ ప్లాజాల దగ్గర వాహనాల రద్దీ కొనసాగుతోంది. నిన్న రాత్రి నుంచి ఇప్పటివరకు కూడా టోల్ గేట్స్ దగ్గర వాహనాల తాకిడి భారీగా

..మిగతా 2 లో



## సంపదకు వారధి... 65వ జాతీయ రహదారి

- తెలుగు రాష్ట్రాలను కలిపే రహదారి వెంబడి విస్తృతమైన పెట్టుబడులు
- రహదారికి ఇరువైపులా విస్తరిస్తున్న వాణిజ్య కార్యకలాపాలు
- పారిశ్రామిక పెట్టుబడులతో రియాల్టీకి అనుకూలం

..మిగతా 4 లో

## 26 నుంచి నాలుగు పథకాలు

- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అమలు
- సంక్రాంతి తర్వాత అమలు స్పీడప్
- రైతు భరోసా కోసం రూ.8,600 కోట్లు సిద్ధం
- పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కీలక నిర్ణయం
- జనవరి 26 తర్వాత జిల్లాల బాట పట్టనున్న సీఎం రేవంత్ రెడ్డి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు రవాణా, గృహజ్యోతి, రైతు రుణమాఫీ పథకాలను అమలు చేసిన రేవంత్ సర్కార్.. కొత్త పథకాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పథకాలకు సంబంధించి సరికొత్త ఆలోచనకు

..మిగతా 2 లో


## బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌పై యూత్ కాంగ్రెస్ దాడి

- భువనగిరి జిల్లాలో ఘటన
- సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసన
- పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసుల
- రేవంత్‌కు పాలన చేతకాకే దాడులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ పై యువజన కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడ్డారు. మీడియా సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా యువజన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్

..మిగతా 2 లో



## మైనర్ క్రీడాకారిణిపై 60 మంది అత్యాచారం

- కోచ్, క్లాస్‌మేట్స్, తోటి అథ్లెట్స్ నిందితులు
- కేరళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**
ఐదేళ్లల్లో తనపై 60మందికి పైగా లైంగిక వేధింపులకు

..మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
12.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## మైనర్ క్రీడాకారిణిపై 60 మంది అత్యాచారం

మొదటి పేజీ తరువాయి : పాల్పడినట్లు ఓ క్రీడాకారిణి(18) కేరళ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తాను మైనర్‌గా ఉన్నప్పడే ఇదంతా జరిగిందని పేర్కొంది. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, లైంగిక వేధింపులకు సంబంధించి మహిళ సమాఖ్య సొసైటీ నిర్వహించిన కౌన్సిలింగ్ సెషన్‌లో క్రీడాకారిణి తనకు జరిగిన దారుణాల గురించి చెప్పింది. ఈ విషయంపై చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి సమాచారం అందించారు. అనంతరం సైకాలజిస్ట్ సాయంతో ఆ యువతికిపై జరిగిన లైంగిక వేధింపుల గురించి పూర్తి సమాచారాన్ని సేకరించారు. దీనిపై చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పథనంథిట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 13 ఏళ్ల ప్రాయంలోనే తనపై అత్యాచారం జరిగిందని యువతి తన ఫిర్యాదులో పేర్కొంది. తన పొరుగింట్లో ఉన్న ఓ వ్యక్తి తనను కొండల ప్రాంతానికి తీసుకెళ్లి, ముగ్గురు స్నేహితులతో కలిసి అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపింది. ఆ తర్వాత కోచ్‌లు, క్లాస్ మెట్స్, అథ్లెట్స్ ఎక్కువగా లైంగికంగా వేధించారని వెల్లడించింది. యువతి వాంగ్మూలం ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలు చెప్పిన వివరాలు ప్రకారం 62మందిని అనుమానితులుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వారిలో 40 మందిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారని, మరో వ్యక్తి ఇప్పటికే మరో పోక్సో కేసులో జైల్లో ఉన్నాడని పోలీసులు చెప్పారు.

# 26 నుంచి నాలుగు పథకాలు

మొదటి పేజీ తరువాయి



శ్రీకారం చుట్టబోతున్నారు తెలంగాణ సీఎం. అందుకు కోసం జనవరి 26 తర్వాత జిల్లాల బాట పట్టనున్నారు. జిల్లాలో తిరుగుతూ.. ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే కొత్త పథకాల అమలుపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత పథకాలపై స్పీడ్ పెంచేలా ప్లాన్ సిద్ధం చేశారు. రైతు భరోసా, భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లపై సీఎం రేవంత్ ఫోకస్ పెట్టారు.

పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. కీలక పథకాలకు నిధుల కొరత లేకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. ఇప్పటికే రైతు భరోసా కోసం రూ.8 వేల 6 వందల కోట్లను సిద్దం చేసింది సర్కార్. జనవరి 26 నుంచి రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు జమ కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. జనవరి 26 నుంచి భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సాయం అందజేయనున్నారు. దీని ద్వారా దాదాపు 12 లక్షల మంది భూమిలేని వ్యవసాయ కూలీలకు లబ్ధి చేకూరనుంది. వీటితో పాటు జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి నిర్ణయం తీసుకుంది రేవంత్ సర్కార్. గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం రాష్ట్రంలో అనేక మంది పేదలు ఎదురు చూపులు చూస్తున్న పరిస్థితి. వారి కోరిక నెరవేరేలా జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్‌కు సీఎం సూచనలు చేశారు. ''జనవరి 26 తర్వాత జిల్లాల పర్యటనకు వస్తా.. ఆకస్మిక తనిఖీలు చేస్తాను'' అంటూ అధికారులు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు.

# నన్ను క్షమించండి..

- మన సంస్కృతిని నేను అవమానిస్తానా..?
- నా ఉద్దేశం అది కాదు.. తప్పగా అనుకోవద్దు
- తెలంగాణ దావత్‌ను మిస్సవుతున్నానని చెప్పా
- అది అర్థం చేసుకోకుండా సోషల్ మీడియాలో రాద్ధాంతం
- నా మాటలు తప్పగా అర్థం చేసుకుని ఉంటే క్షమించండి
- తెల్ల కల్లు, మటన్ వ్యాఖ్యలపై దిల్ రాజు వివరణ



విశాలభారతి, స్టేట్ బ్యూరో:


హీరో వెంకటేష్ నటించిన ''సంక్రాంతికి వస్తున్నాం'' సినిమా ఈవెంట్‌లో భాగంగా ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ''సంక్రాంతి పండుగకు ఆంధ్రాలా తెలంగాణలో వైబ్ ఉండదు. తెల్ల కల్లు, మటన్ మాంసం మీద వైబ్స్ ఉంటాయి'' అంటూ బడా నిర్మాత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీంతో దిల్ రాజు తెలంగాణ వాళ్లను అవమానించేలా మాట్లాడారంటూ పలువురు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తాను చేసిన వ్యాఖ్యలపై దిల్‌రాజు స్పందిస్తూ.. శనివారం వీడియోను విడుదల చేశారు. ''నిజామాబాద్ పట్టణంలో ''సంక్రాంతికి వస్తున్నాం'' సినిమా ఈవెంట్ చేశాం. మన దగ్గర సినిమా ఈవెంట్స్ పెద్దగా జరగవు. అప్పట్లో ''ఫిదా'' సక్సెస్ మీట్ పెట్టాను. నిజామాబాద్ వాసిగా ఈ ప్రాంతంతో నాకున్న అనుబంధం అలాంటిది. మన సంస్కృతిలో ఉండే దావత్ గురించి, మటన్, తెల్ల కల్లు గురించి మాట్లాడాను. ఆ మాటల్లో తెలంగాణ వాళ్లను అవమానించానని, అవహేళన చేశానని కొంతమంది మిత్రులు కామెంట్లు చేసి, సోషల్ మీడియాలో పెట్టారని తెలిసింది. తెలంగాణ దావత్ నేను మిస్సవుతున్నాను. సంక్రాంతికి వస్తున్న ఈ రెండు సినిమాలు విడుదలయ్యాక దావత్ చేసుకోవాలని ఉంది అని చెప్పటం నా ఉద్దేశం. అదే విషయాన్ని ఈవెంట్ చివరిలోనూ చెప్పా. మన సంస్కృతిని నేను అభిమానిస్తా. అది అర్థం చేసుకోకుండా సోషల్ మీడియాలో రాద్ధాంతం చేస్తున్నారని తెలిసింది. నిజంగా మీరందరూ ఆ మాట వల్ల మనస్తాపం చెందితే క్షమించండి. నిజంగా నా ఉద్దేశం అది కాదు'' అని స్పష్టం చేశారు.

**మన సంస్కృతిని నేను అవహేళన చేస్తానా..?**

నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో ''ఫిదా'' సినిమాను తీశానని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆ సినిమాకు ఎంతో ఆదరణ వచ్చిందన్నారు. కుటుంబ బంధానికి ఎంత విలువ ఇస్తామో అందులోని భానుమతి పాత్ర ద్వారా చెప్పామని.. ఆ మూవీ పెద్ద హిట్ అయ్యిందని తెలిపారు. అలాగే ''బలగం'' సినిమా తీసినప్పుడు తెలంగాణ సమాజం తమను అభినందించిందన్నారు. ''ఇది మా సినిమా'' అని ఇక్కడి ప్రజలు గుండెలకు హత్తుకున్నారు. అన్ని రాజకీయ పార్టీలు తమపై ప్రశంసలు కురిపించాయన్నారు. తెలంగాణ వాసిగా ఈ రాష్ట్ర సంస్కృతిని హేళన చేస్తానని ఎలా అనుకున్నారో తెలియదన్నారు. మనోభావాలు దెబ్బతిన్నాయని అనుకుంటున్న వారికి నా క్షమాపణలు.. సినిమా రంగంలో కిందిస్థాయి నుంచి ఎఫ్‌డీసీ చైర్మన్‌గా ఎదిగాను. ఇటు సినిమా ఇండస్ట్రీ, అటు ప్రభుత్వానికీ మధ్యలో ఉంటూ పరిశ్రమకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నా. తెలంగాణలో తెలుగు సినిమా అభివృద్ధి చెందడంతో పాటు, యువతకు ఉపయోగపడేలా పనిచేస్తా. ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సూచనలు చేశారు. ఆ ప్రభుత్వంతో కూడా కలిసి పరిశ్రమ అభివృద్ధికి, తెలుగు సినిమాకు సహకారమందిస్తా. ఎఫ్‌డీసీకి రాజకీయాలతో సంబంధం లేదు. ఇలాంటి అనవసర విషయాల్లోకి నన్ను లాగొద్దని తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా'' అంటూ దిల్‌రాజు వీడియోలో చెప్పుకొచ్చారు.

# రహదారులపై వాహనాల రద్దీ

మొదటి పేజీ తరువాయి



ఉంది. ఏపీ బార్డర్ జగ్గయ్యపేట దగ్గర చిలకల్లు, నందిగామ దగ్గర కీసర, గన్నవరం దగ్గర పొట్టిపాడు చెక్ పోస్టుల దగ్గర వాహనాల రద్దీ నెలకొంది. దీంతో సాధారణ రోజుల కంటే ఎక్కువ గేట్లను అందుబాటులో తెచ్చి వాహనాలను అనుమతి పంపిస్తున్నారు. రోజుకి సాధారణ రోజుల్లో 15 వేల వాహనాలు టోల్ గేట్ల నుంచి బయటకు వెళ్తుండగా.. ఇప్పుడు పండగ సీజన్ కావటంతో వాటి సంఖ్య 40,000 వరకు ఉంటుందని టోల్ గేట్ సిబ్బంది చెబుతున్నారు.


**రైళ్లు, బస్సులు ఫుల్..**

సొంతూళ్లకు వెళ్లే వారితో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్‌లు కళకళలాడుతున్నాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు పల్లెబాట పట్టడంతో బస్సులు, రైళ్లన్నీ ఫుల్ అయ్యాయి. నిన్నటి నుంచి ప్రయాణికుల రద్దీ పెరిగింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్‌ఆర్టీసీ ప్రత్యేకంగా 6432 బస్సులను నడుపుతోంది. ఎంజీబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, ఆరంఘార్ బస్‌స్టాండ్‌లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని జిల్లాలకు 1600 వందల బస్సులు, ఏపీ వైపు 300 ప్రత్యేక బస్సులను నడిపేలా ప్రణాళిక చేశారు.

ఇక సంక్రాంతి సందర్భంగా 366 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు పేర్కొన్నారు. చర్లపల్లి టెర్మినల్ నుంచి ఏపీలోని నర్సాపూర్, కాకినాడ, శ్రీకాకుళం ప్రాంతాలకు 59 ప్రత్యేక రైళ్లను వేశామని అధికారులు చెప్పారు. 11, 12 తేదీల్లో చర్లపల్లి విశాఖపట్నం చర్లపల్లి వరకు సాధారణ కోచ్‌లతో 16 రైళ్లను నడిపిస్తున్నట్లు వెల్లడించారు. సికింద్రాబాద్, జేబీఎస్, ఎంజీబీఎస్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాండ్లు ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడుతున్నాయి. పండుగపూట స్వగ్రామాలకు వెళ్దామంటే చాలీచాలని బస్సులు, రైళ్లలో సీట్లు దొరక్క అవస్థలు తప్పడం లేదని జనం వాపోయారు.

**గంటలకొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి**

రాష్ట్రంలో రెండో ప్రధాననగరం వరంగల్‌లోనూ రద్దీ నెలకొంది. పండగరద్దీతో హనుమకొండ బస్టాండ్ జనసంద్రంగా మారింది. ఏకశిలా నగరం నుంచి సమీపంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేవారు సరిపడా బస్సులు లేక గంటల కొద్దీ నిరీక్షించాల్సి వచ్చింది. రద్దీకి సరిపడా బస్సులు నడపకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వాపోయారు .



# బీఆర్‌ఎస్ పార్టీ ఆఫీస్‌పై యూత్ కాంగ్రెస్ దాడి

మొదటి పేజీ తరువాయి

కార్యాలయాన్ని ముట్టడించారు. కుర్చీలు, అద్దాలు ధ్వంసం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు యువజన కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని పీఎస్ కు తరలించారు. ఇటీవలే హైదరాబాద్ లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై ఇరు వర్గాలు దాడి చేసుకున్న సంగతి తెలిసిందే..ఈ సందర్భంగా పార్టీ ఆఫీసులపై దాడిని కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. పార్టీ కార్యాలయాలపై దాడులు కరెక్ట్ కాదంటూ యూత్ కాంగ్రెస్ కు వార్నింగ్ ఇచ్చారు.

**దాడిపై కేటీఆర్ ఆగ్రహం..**

రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాకనే భువనగిరి బీఆర్‌ఎస్ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాలతో దాడి చేయించారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన మోసాలపై పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేకనే దిగజారా భౌతిక దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను నమ్మించి నయవంచన చేసిన కాంగ్రెస్ పాలనను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం.. వైఫల్యాలను ఎత్తి చూపితే దాడులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. పదేళ్లు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. దాడులు, గుండాగిరి తమ మార్క్ పాలన అని కాంగ్రెస్ మరోసారి నిరూపించుకుందన్నారు. చేతిలో రాజ్యాంగం పట్టుకొని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీకి తెలంగాణలో రేవంత్ పాలనలో సాగుతోన్న ఇలాంటి అప్రజాస్వామిక చర్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాహుల్ తన హిపోక్రసీని కట్టి పెట్టి గుండాల చేతుల్లో చిక్కిన తెలంగాణ కాంగ్రెస్ సర్కారును సరిదిద్దాలని సూచించారు.

# కొండపోచమ్మ సాగర్‌లో పడి ఐదుగురు యువకులు మృతి

మొదటి పేజీ తరువాయి



ఆ యువకులను మృత్యువు బలితీసుకుంది. డ్యాంలో పడి ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోగా.. ఇద్దరు యువకులు సురక్షితంగా బయటపడ్డారు. సంక్రాంతి పండుగకు సెలవులు వచ్చేయడంతో ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేయాలని భావించారు యువకులు. అందుకు వారు ఎంచుకున్న ప్లేస్ సిద్ధిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్. ఎంతో సరదాగా.. అక్కడ బాగా ఎంజాయ్ చేసేందుకు ఏడుగురు యువకులు తమ తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరారు. కానీ అదే వారికి చివరి చూపు అవుతుందని తల్లిదండ్రులు భావించలేదు. సరదాగా గడపడానికి వెళ్లిన వారి వెనకే మృత్యువు ఉందని గ్రహించలేకపోయారు యువకులు.. అనుకున్న విధంగా డ్యాం దగ్గరకు చేరుకున్న ఆ ఏడుగురు యువకులు.. ఈత కొట్టాలని భావించారు. అంతా కలిసి డ్యాంలోకి దిగారు.. ఇంతలో ఏం జరిగిందో తెలియదు ఒకరి తర్వాత ఒకరు డ్యాంలో పడి గల్లంతయ్యారు. వీరు మునిగిపోతున్నట్లు గుర్తించిన గజ ఈతగాళ్లు వెంటనే రంగంలోకి దిగారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

మృతులు హైదరాబాద్ ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. ముందుగా యువకులు గల్లంతయ్యారన్న విషయం తెలిసిన వెంటనే వారి కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం ఏడుగురు యువకులు డ్యాంలో పడిపోగా.. వారిలో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. మిగిలిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. మృతులు ధనుష్ (20), లోహిత్ (లక్కీ) (17), చీకట్ల దినేశ్వర్ (17), సాహిల్ (19), జతిన్ (17)గా గుర్తించారు. అలాగే కొమరి మృగంక్ (17), ఎండీ ఇబ్రాహీం(20) సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వీరి మృతి విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సరదాగా వెళ్లిన తమ బిడ్డలు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రుల శోకం వర్ణణాతీతం. యువకుల మృతి వార్త తెలిసి ముషీరాబాద్‌లోనూ విషాదఛాయలు అలముకున్నాయి.

### సీఎం రేవంత్ ఆరా...

**మరోవైపు కొండపోచమ్మ ప్రాజెక్టులో యువకుల గల్లంతు ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గల్లంతైన వారికోసం గజ ఈత గాళ్లను రప్పించాలని ఆదేశిస్తూ.. జిల్లా అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు.**

**అధికారులకు మంత్రి ఆదేశాలు..**

యువకులు గల్లంతుపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరితో మంత్రి మాట్లాడారు. అధికారులు వేగంగా సహాయక చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. ప్రాజెక్టుల వద్దకి ఈతకి వెళ్లినప్పుడు యువకులు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం సూచించారు.

**కేటీఆర్ దిగ్భ్రాంతి..**

మరోవైపు ఘటనపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొండపోచమ్మ సాగర్ డ్యాంలో ప్రమాదవశాత్తూ ఐదుగురు గల్లంతు కావడం తనను తీవ్రంగా కలిచివేసినట్లు కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. యువకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి అకాల మరణం ఆ కుటుంబాలకు తీరని లోటని అన్నారు. తీవ్ర విషాదంలో ఉన్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.



# రేట్లు ఇష్టారాజ్యంగా పెంచడం కుదరదు..

- కేఎఫ్ బీర్ల తయారీ సంస్థకు సీఎం స్ట్రాంగ్ కౌంటర్
- ఇతర రాష్ట్రాల్లో బీర్ల ధరలు పరిశీలించండి
- ఆయా రాష్ట్రాల్లో కంటే ఎక్కువ అవసరం లేదు
- ఎక్సైజ్ శాఖ అధికారులతో సీఎం సమీక్ష
- రాష్ట్రంలో అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణాలో రేట్లు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వనందున యునైటెడ్ బేవరేజెస్ సంస్థ తన కేఎఫ్ బీర్ల సరఫరాను రాష్ట్రంలో నిలిపివేసిన నేపథ్యంలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో అనేక ముఖ్యమైన అంశాలపై అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి.. రాష్ట్రంలో అనుసరించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రేట్లు పెంచాలంటూ చేసే డిమాండ్లకు తలొగ్గాల్సిన అవసరం లేదని అన్నారు.తెలంగాణలో మద్యం సరఫరా చేసేందుకు ముందుకు వచ్చే కంపెనీల ఎంపికలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించిన సీఎం రేవంత్ రెడ్డి.. పారదర్శక విధానం పాటించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొత్త కంపెనీలను అనుమతించే విషయంలో కట్టుదిట్టంగా ఉండాలని సూచించిన రేవంత్ రెడ్డి.. కొత్త సంస్థల నుంచి దరఖాస్తులు తీసుకునే ముందు నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. ఆ తర్వాత నెల రోజుల నిర్ణీత గడువు ఇవ్వాలని ఆదేశించారు.ఇష్టానుసారం.. దరఖాస్తు చేసుకున్న బ్రాండ్లకు పర్మిషన్లు ఇవ్వడం కాదని.. ఆయా కంపెనీల నాణ్యతా ప్రమాణాలు, సరఫరా సామర్థ్యాన్ని పరిశీలించి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇప్పటికే టీజీబీసీఎల్ కు సరఫరా చేస్తున్న కంపెనీలు.. కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వినియోగదారులకు నాణ్యమైన మందును మాత్రమే సరఫరా చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఏ దశలోనూ అజాగ్రత్తగా వ్యవహరించవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఇటీవల యునైటెడ్ బేవరేజస్ కంపెనీ.. తన బీర్ల రేట్లను రాష్ట్రంలో 33.1 శాతం పెంచాలని ఒత్తిడి చేసిన విషయాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఆ విషయమై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఎట్టి పరిస్థితుల్లో కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని తేల్చి చెప్పారు. పొరుగున ఉన్న ఏపీ, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న బీర్ల ధరల్ని పరిశీలించాలని సూచించారు. ఆయా రాష్ట్రాల కంటే ఎక్కువ ఉండాల్సిన అవసరం లేదని అన్నారు.బేవరేజెస్ సంస్థలకు రేట్ల విషయమై హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని ధరల నిర్ణయ కమిటీ ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ, నివేదిక ఆధారంగా ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. గత ఏడాదిగా ఎక్సైజ్ శాఖ కు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి.. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను క్రమంగా క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ, ఎక్సైజ్ కమీషనర్ హరికిరణ్ పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
12.01.2025
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharati.com



## ఘనంగా ఒడ్డే ఓబన్న జయంతి

ఆర్మూర్, విశాల భారతి

స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని నందిపేట్ మండలంలోని మాయాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపాయిల తిరుగు బాటుకు(1857) ముందు (1846) ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర యువజన సంఘం నాయకులు,అల్లేపు గంగాధర్, ఈ డగోటి రమేష్,సుధాకర్,రాకేశ్,అల్లేపు పెద్ద ముత్తేన్న,ఎల్లప్ప,రాజు, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల ద్వారా స్నేహ పూర్వక సంబంధాలు

- న్యాలపట్ల నరేందర్ రెడ్డి

ఆమనగల్లు, విశాల భారతి :

క్రీడల ద్వారా స్నేహ పూర్వక సంబంధాలు బలపడతాయని ఆమనగల్లు మండల సామాజికవేత్త న్యాలపట్ల నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆమనగల్లు మండంలోని ఆకుతోటపల్లి గ్రామంలో ఆకుతోటపల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆకుతోటపల్లి ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్నును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజికవేత్త న్యాలపట్ల నరేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ముందుగా న్యాలపట్ల నరేందర్ క్రికెట్ జెర్సీ ని క్రీడాకారులకు అందజేశారు. అనంతరం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించి, గ్రామీణ ప్రాంతాల్లో జరిగే క్రికెట్ టోర్నమెంట్ను క్రీడాకారులు వినియోగించుకొని, రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, ఆకుతోటపల్లి గ్రామం నుండి ఉత్తమమైన క్రీడాకారులు తయారవ్వాలని క్రీడాకారులకు ధైర్యాన్ని కల్పించారు. యూత్ కాంగ్రెస్ అండెకర్ రాజశేఖర్, రాంచంద్రయ్య, నరేందర్ రెడ్డి,మల్లేష్, నరేందర్, సుధాకర్,సాజిద్, మహేష్, రమేష్,ఖాజామ్, సమీర్, బన్నీ, భాను, తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట, విశాలభారతి



జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా ఈనెల 20 నుండి 24 వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జరిగే ఇంటింటికి సిపిఎం కు ప్రజలంతా సహకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక కార్మిక పోరాటాలకు నిలయమైన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభలో రాష్ట్రంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మిలు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, చేతి వృత్తుదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక తీర్మానాలు చేరినట్లు చెప్పారు. ఈ మహాసభ సందర్భంగా జనవరి 25న లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ హాజరవుతున్నారని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో దేశ ప్రజానీకానికి చేసింది ఏమి లేదన్నారు. 10 సంవత్సరాల బిజెపి పాలన మహిళలకు, దళితులకు, బలహీన వర్గాలకు ముస్లిం మైనార్టీలకు రక్షణ కరువైందని అన్నారు. ఐక్యంగా ఉన్న దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలను బిజెపి రెచ్చగొడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రుణమాఫీ నేటికీ పూర్తి కాలేదని, రైతు భరోసా నిధులు విడుదల చేయలేదన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 ఇస్తామని చెప్పిన హామీ అమలు నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు గురించి రాష్ట్ర మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.



## సంస్కృతీ, సంప్రదాయాల కలయికే సంక్రాంతి

- పాపిశెట్టి రాము
- పాఠశాల ప్రాంగణంలో రంగవల్లులతో చూడమచ్చటైన ముగ్గులు
- ముందస్తు సంక్రాంతి వేడుకలు

ఆమనగల్లు, విశాల భారతి :

తెలుగులోగిళ్లలో ప్రధానమైన పెద్ద పండుగ సంక్రాంతి పర్వదిన సంబురాలు ముందస్తుగా పట్టణ కేంద్రంలోని వివేకా విద్యాభారతి పాఠశాలలో ఆనందోత్సవాలతో నిర్వహించారు. తెలుగుదనం, సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ప్రకృతి పండుగ సంక్రాంతిని పాఠశాల విద్యార్థులు హుషారుగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో శోభాయమానంగా తీర్చిదిద్ది గొబ్బెమ్మలను నవధాన్యాలతో, గౌరీ మాతతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆటపాటలతో, గాలిపటాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. భోగి పర్వదిన వేడుకలలో భాగంగా భోగి మంటలు వేసి భోగి కుండల్లో పొంగలి వండి అందరికీ పంచి చిన్నారులకు భోగి పండ్లు పోసే సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. తెలుగింటి పర్వదినాలలో సంక్రాంతి పర్వదినానికి ప్రముఖ ప్రాధాన్య స్థానం ఉందన్నారు. చిన్నారుల నుంచి మొదలుకొని అన్ని వయసులవారు సంక్రాంతి సంబరాల్లో పాల్గొని కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా అందరూ కలిసిమెలిసి ఈ ప్రకృతి పండుగను జరుపుకునే సాంప్రదాయం అనాది కాలం నుంచి ప్రతి ఒక్కరిని చైతన్యం చేస్తుందని తెలియజేశారు. మూడు పండుగలు కలిసిన పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలు. పల్లె, పట్టణం తారతమ్యం లేకుండా ఇంటింటా కోలాహలంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ అడ్వైజర్ వెంకటేశ్వర శర్మ, కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపల్ మహమూద్, ఉపాధ్యాయులు అజ్రా, స్వప్న, రత్నకుమారి, అరుణ,మీనా, నజీర్,ధనలక్ష్మి, తదితరులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉనికి కోసమే బీఆర్ఎస్ ర్యాలీలు

- జగన్

ఆమనగల్లు, విశాల భారతి :

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఉనికి కోసమే బీఆర్ఎస్ నాయకులు ర్యాలీలు నిర్వహిస్తున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ అన్నారు. శనివారం ఆమనగల్లులో మాట్లాడుతూ పదేళ్లు నాగర్ కర్నూలు ఎంపీ, కల్వకుర్తి ఎమ్మెల్యే స్థానాలలో ప్రజాప్రతినిధులుగా ఉండి అభివృద్ధి ఎందుకు చేయలేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్ బాబా అబ్దుల్ ఖాదర్ అబ్దుల్ అలీమ్, ఐఎన్టియుసి ఎంగలి ప్రసాద్,ఖలీల్,ఎన్ఎస్యుఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఫరీద్ ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, విజయ్, సోషల్ మీడియా కన్వీనర్లు నాజర్, దేవరశెట్టి మహేష్, కరీం,రహీం, శీను గౌస్,ధోని, శ్రీపాల్,వెంకటేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండక్కి ఊరికి వెళ్లేవారికి జాగ్రత్త

- భీమ్‌గల్ ఎస్సై జి.మహేష్

బాల్కొండ, విశాల భారతి



సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా అయితే కొన్ని జాగ్రత్తలు పాటించాలని భీమ్‌గల్ ఎస్సై మహేష్ తెలిపారు. భీమ్‌గల్ మున్సిపల్, అలాగే మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్ళేటప్పుడు ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలు,డబ్బులు మీ వెంట తీసుకువెళ్లాలని లేదా మీ బ్యాంకు ఖాతాలో,లాకర్లలో భద్రపరచుకోవాలని ఎస్సై మహేష్ కోరారు.అత్యవసర పరిస్థితుల్లో ఇతర గ్రామాలకు వెళ్ళవలసి ఉంటే పోలీసులతో పాటు ప్రక్క ఇంటి వారికి సమాచారం అందించాలని తెలిపారు. మీరు ఇతర గ్రామాలకు వెళ్లే ముందు గ్రామాలకు వెళుతున్నట్లుగా సోషల్ మీడియాలో ఎక్కడా కూడా పోస్టులు పెట్టవద్దని సూచించారు. ఇతర గ్రామాలకు వెళ్లే ముందు,మీ ఇంట్లోని ఒక రూంలో లైట్ వెలిగించి ఉంచాలని, అలాగే బయట తాళం వేసిన తలుపుల బయట వైపు డోర్ కాటన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.మీ చుట్టు పక్కల అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఏదైనా ఇతర సమస్యల కొరకు డయల్ 100 ఫోన్ నంబర్ కు ఫిర్యాదు చేయాలని ఎస్సై మహేష్ తెలిపారు.

## కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్.

ఎల్బీనగర్ విశాలభారతి:



హస్తినాపురండివిజన్ శ్రీ రమణ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సూదిని వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో సమస్యలను పరిష్కరించాలని శనివారం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలలో నెలకొన్న రోడ్డు సమస్యలను పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రమణ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూదిని వెంకటేశ్వర రెడ్డి , ప్రధాన కార్యదర్శి కాంతారెడ్డి, కోశాధికారి మురళీధర్, శ్రీకాంత్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఆమనగల్లు, విశాల భారతి :

తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు 168 కోట్లతో అభయ హస్తము పతకములను నేతన్నపొదుపు కింద 115 కోట్లు చేనేత కార్మికులకు జీవో విడుదల చేసినందుకు ఆమనగల్లు పట్టణంలో శనివారం ఆమనగల్లు చేనేత సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. చేనేత కార్మికులు చాలా దినస్థితిలో ఉన్నటువంటి సమయములో నేతన్న భీమా నేతన్న భరోసా ఇలాంటి పథకాలను అమలు చేయడంతో నేతన్నలు చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్,ఐఎన్టియుసి కార్మిక విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్ ,మండల అధ్యక్షులు జగన్,మున్సిపాలిటీ అధ్యక్షులు మానయ్య, మాజీ మార్కెట్ వైస్ చేర్మెన్ గుర్రం కేశవులు ,ఆమనగల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎంగళి బాలకృష్ణయ్య, చేనేత కార్మికులు పురుషోత్తం, మన్న సత్యనారాయణ, వనం యాదాయ్య, సత్తయ్య, రంగయ్య, లష్మినారాయణ, వెంకటేష్, చంద్రశేఖర్, చక్రపాణి,సత్యం, విజయ్, మండల అధ్యక్షులు రాములు ,అవ్వారి శివలింగం, శ్రీనివాస్ రెడ్డి, కరీమ్, సోషల్ మీడియా ఇంచార్జ్ నాసర్, రామకృష్ణ,మహేష్, గుర్రం భద్రయ్య,సురేష్,శంకర్ , ధోని,చేర్కు రవి,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



## వడ్డెర కులస్తులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్
- ఘనంగా వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

పటాన్ చెరు,విశాలభారతి:

వడ్డెర కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ అన్నారు. శనివారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతిని పురస్కరించుకొని రామచంద్రాపురం పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి మెదక్ జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ వరికుప్పల లింగయ్య ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వడ్డెర జాతికి గర్వకారణమైన వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. దాదాపు 6000 మందితో రవీంద్ర భారతిలో భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి మెదక్ జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ వరికుప్పల లింగయ్య, నాయకులు శ్రీ రాములు, సాయికుమార్, బొంత నరసింహ, అంజయ్య, ముత్యాలు, ఎట్టయ్య, సిద్దయ్య, పెద్దులు, వడ్డెర కుల సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

- వడ్డే ఓబన్న చిత్రపాటానికి పాలాభిషేకం
- ఓబన్న జయంతి లో పాల్గొన్న వడ్డెర సంఘం సభ్యులు.

మేడిపల్లి,విశాలభారతి:

మేడిపల్లి హనుమాన్ టెంపుల్ గ్రౌండ్ లో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతి ని మేడిపల్లి వడ్డేర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయన చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తూ, పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు అలకుంట్ల సుధాకర్, ఉపాఅధ్యక్షులు, కస్తూరి సత్యం, కార్యదర్శి కె.ఎల్లయ్య ,సభ్యులు ఎస్.యాదగిరి, పీ.ఎల్లయ్య, ఈ.యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.



రియల్ ఎస్టేట్ పెట్టుబడులుకు జాతీయ రహదారులు ప్రధాన వేదికలుగా మారుతున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా స్థిరాస్తులను కొనుగోలు చేయాలనుకునే వారికి నగరం చుట్టురా పలు జాతీయ రహదారులు స్వాగతం పలుకుతున్నాయి. భవిష్యత్ అవసరాలకు భూములను కొనుగోలు చేయాలనుకునే ఆలోచన ఉన్నవారికి ప్రస్తుతం నగరంలో విపరీతంగా ఉన్న ధరల కంటే అతి చౌకగా అందించే కేంద్రాలుగా జాతీయ రహదారులను ఆనుకుని ఉండే ప్రాంతాలు మారుతున్నాయి. కూడబెట్టుకున్న డబ్బులను త్వరగా వృద్ధి చేసుకోవాలని భావించే వారికి జాతీయ రహదారులే సరైన ఎంపిక అవుతుంది. ఈ క్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వారధిగా విజయవాడ-హైదరాబాద్ రహదారి ఎన్‌హెచ్ 65 నిలుస్తోంది. సురక్షితమైన పెట్టుబడి మార్గాల్లో అగ్రస్థానంలో ఉండే రియల్ ఎస్టేట్ రంగం ఈ రహదారి వెంబడి కేంద్రీకృతమైంది. భూములను కొనుగోలు చేయడం వలన ఆనతికాలంలోనే ఊహించని స్థాయిలో లాభాలను అందిస్తోంది. ఇప్పటికీ ఆఫర్డబులిటీ కలిగిన ఈ ప్రాంతం అతి త్వరలోనే అత్యంత ఖరీదైన, రద్దీ కలిగిన ప్రాంతాల జాబితాలో చేరనుండగా, అందుకు నిదర్శనమే రహదారి వెంబడి విస్తరిస్తున్న పారిశ్రామిక రంగమేనని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు చెబుతున్నారు.

# సంపదకు వారధి... 65వ జాతీయ రహదారి

## తెలుగు రాష్ట్రాలను కలిపే రహదారి వెంబడి విస్తృతమైన పెట్టుబడులు

## రహదారికి ఇరువైపులా విస్తరిస్తున్న వాణిజ్య కార్యకలాపాలు

## పారిశ్రామిక పెట్టుబడులతో రియాల్టీకి అనుకూలం

**విశాలభారతి, హైదరాబాద్ :**

రియల్ ఎస్టేట్ రంగానికి హైదరాబాద్ పెట్టని కోట మారింది. పెట్టుబడులను సురక్షితంగా ఉంచడంతోపాటు, రెట్టింపు లాభాలను రియాల్టీ పెట్టుబడుదారులకు మహానగరం అందించింది. ఇన్నాళ్లు సిటీలోని వెస్ట్ ప్రాంతానికి ఈ స్థాయిలో మార్కెట్ ఆకాశాన్నంటే స్థాయికి చేరింది. కానీ గడిచిన కొంత కాలంగా నగరం నలువైపులా రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్ మెంట్లు విస్తరిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భారీగా పెరిగిన ధరల నేపథ్యంలో అనువైన ధరల్లో ఉండే భూముల కోసం అన్వేషిస్తున్న వారికి జాతీయ రహదారి 65 అత్యుత్తమ మార్గంగా నిలుస్తోంది. తక్కువ ధరలో భూములను కొనుగోలు చేసేందుకు నగరం చుట్టూరా ఉండే ప్రాంతాలను ఎంపిక చేసుకునే వారికి ఈ ప్రాంతం అనువుగా మారుతుంది. తెలంగాణఏపీ రాష్ట్రాలను కలుపుతూ సువిశాలమైన 65వ జాతీయ రహదారి రియాల్టీకి ప్రయోజనకరంగా ఉంటుందని సూచిస్తున్నారు. ఇటీవల కాలంలో ఈస్ట్ హైదరాబాద్ క్రమంగా అభివృద్ధి చెందుతూనే ఉంది. ఈ కారిడార్ నుంచి వెళ్లే రెండు ప్రధాన రహదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనువుగా మారాయి. ఇందులో ప్రధానంగా మెరుగైన మౌలిక వసతులతో అభివృద్ధి చెందుతున్న జాతీయ రహదారి ఎన్‌హెచ్65 ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఎల్బీ నగర్ నుంచి మొదలై, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వరకు విస్తరించిన ఈ మార్గంలో హయత్‌నగర్, చౌటుప్పల్,సూర్యాపేట వంటి ప్రాంతాలన్నీ వాణిజ్య కేంద్రాలుగా ఎంతగానో అభివృద్ధి చెందాయి. విజయవాడ హైవేను ఆరు లైన్లుగా విస్తరించడం, ఏపీలోని ఓడ రేవులకు అనుసంధానమయ్యే ఈ మార్గంలో క్రమంగా విస్తరిస్తున్న పారిశ్రామిక కారిడార్లతో ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ రంగానికి అనుకూలంగా మారింది. దీంతో క్రమంగా అందుబాటులోకి వస్తున్న పరిశ్రమలతో సంపదను పెంచుకునేందుకు ఇదొక రాజమార్గంగా జాతీయ రహదారి నిలుస్తోంది.



### వెలిమినేడు వద్ద డ్రైపోర్ట్...?

**తెలంగాణకు డ్రైపోర్టు నిర్మాణ ప్రతిపాదనలు కొంతకాలంగా కేంద్రం వద్ద పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ క్రమంలో ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గతంలో ఎంపీగా ఉన్నప్పటి నుంచి తమ ప్రాంతంలో ఉండే రహదారుల విస్తరణ, పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తూనే ఉన్నారు. భారీ స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించే పారిశ్రామిక కారిడార్ అభివృద్ధితోపాటు, లాజిస్టిక్ రంగంలో కీలకమైన డ్రైపోర్టు నిర్మాణం విషయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక దృష్టి సారించింది. ఈ రహదారిని అనుకుని ఉన్న వెలిమినేడు వద్ద దాదాపు 500 ఎకరాల విస్తీర్ణంలో డ్రైపోర్ట్ రానుంది. అదేవిధంగా ఈ ప్రాంతంలోనే రీజనల్ రింగు రోడ్డుకు మార్గం వెళ్తుండటం కూడా జాతీయ రహదారి వెంబడి రియల్ ఎస్టేట్ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు కారణం అవుతుంది.**

### పరిశ్రమలు, పెట్టుబడులకు రాజమార్గం...

రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే ఈ రహదారి పరిశ్రమలకు రెడ్ కార్పేట్ తో స్వాగతం పలుకుతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో ఈ ప్రాంతంలో విస్తరించిన దండుమల్కాపూర్ వద్ద గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్క్ అభివృద్ధి చేయగా, ఇప్పటికే అనేక కంపెనీలు కార్యకలాపాలను ప్రారంభించేందుకు కార్యాలయాలను నిర్మిస్తున్నాయి. ఇక ప్రాంతంలో నైపుణ్యాలను పెంపొందించేలా, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌ను కూడా గతంలోనే ఆ ప్రభుత్వం నెలకొల్పింది. దీంతో స్థానికంగా వృత్తి నైపుణ్యాలను అందించే కేంద్రంగా నిలుస్తుండగా, స్థానిక పుష్కళమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించే వేదికగా ఎన్‌హెచ్ 65 మారుతుంది. ఇక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న డ్రై పోర్టు నిర్మాణానికి ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో... దాదాపు 500 ఎకరాల విస్తర్ణీంలో రూ. 56వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. తెలంగాణకు సముద్ర మార్గం లేని కారణంగా... .పారిశ్రామిక కారిడార్లుగా జాతీయ రహదారులు నిలుస్తున్నాయి. తెలంగాణ అభివృద్ధిని వికేంద్రీకరించేలా, రాష్ట్ర రాజధాని నుంచి అన్నివైపులా పారిశ్రామిక కారిడార్లను నెలకొల్పేలా ఈ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించింది. ప్రధానంగా ఇటీవలే కార్యారూపంలోకి వచ్చిన రీజనల్ రింగు రోడ్డు వెంబడి ఉన్న ప్రాంతాలను ఇండస్ట్రీయల్ అవసరాలకు అనువుగా డెవలప్ చేసే ప్రణాళికలు పకడ్బందీగా అమల్లోకి వస్తున్నాయి. ఈ క్రమంలో ఎన్ హెచ్ 65 వెంబడి 5080వేల ఉద్యోగాల కల్పనయే ప్రధాన లక్ష్యంగా బహుళజాతి సంస్థలు కొత్త క్యాంపస్‌లను ఇక్కడ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఎల్‌బి నగర్ హయత్‌నగర్ స్ట్రెచ్ ఇప్పుడు హైటెక్ సిటీకోకాపేట్ కారిడార్‌తో సమానంగా అభివృద్ధి చెందే అవకాశాలు పుష్కళంగా ఉన్నాయి. విద్యుత్ సరఫరా, త్రాగునీరు వంటి ప్రాథమిక వనరులన్నీ ఇప్పటికే అందుబాటులో ఉండటంతోపాటు, పుష్కళమైన ల్యాండ్ బ్యాంక్ కలిగిన ఎన్ హెచ్ 65 కారిడార్ భవిష్యత్తులో ఐటీ, హెల్త్ కేర్, ఆటోమొబైల్, లాజిస్టిక్, రంగాలకు ప్రధాన కేంద్రంగా మారనుంది. ఇక ఆసియాలో అతిపెద్ద ఫిల్మ్ స్టూడియో "రామోజీ ఫిల్మ్ సిటీ" ఈ రహదారిపై ఉండగా... 500 ఎకరాల్లో వెలిమినేడు వద్ద నిర్మించే డ్రైపోర్టు నగరానికి మరో ఇండస్ట్రీయల్ గ్రోత్ కారిడార్ కానుంది.




### ఆఫర్డబుల్ సెగ్మెంట్‌కు అనువుగా విజయవాడ హైవే...

తెలంగాణ ఏర్పడిన తర్వాత అంతటా పెట్టుబడులపై రాబడి చాలా బాగా ఉంది. ముఖ్యంగా నగరంలోని ఇతర ప్రాంతాలతో సమానంగా కొన్ని ప్రాంతాలు అభివృద్ధిలోకి వస్తున్న వాటిలో విజయవాడ హైవే కూడా ఒకటి. ఈ రహదారి వెంబడి చక్కగా విస్తరిస్తున్న రెసిడెన్షియల్ ప్రాజెక్టులు, కొత్తగా అందుబాటులోకి వస్తున్న మెట్రో విస్తరణ, పారిశ్రామిక వాడలతో ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం విపరీతంగా పెరుగుతున్నది. ఇక పర్యావరణపరంగా కూడా ఈ ప్రాంతంలో విస్తరించిన పుష్కళమైన పచ్చదనంతో నివాసానికి ఎంతో అనుకూలంగా ఉంటుంది.దీంతో ఎంతో మంది హైదరాబాద్‌విజయవాడ హైవేలో పెట్టుబడులను విస్తరిస్తున్నారు. అదే విధంగా పెట్టిన పెట్టుబడిపై ఆశించిన దాని కంటే ఎక్కువే రాబడిని పొందడంతో ఈ ప్రాంతంలో క్రమంగా భూముల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. అదే విధంగా అనేక కంపెనీలు తమ విస్తరణ ప్రణాళికలలో భాగంగా ఈ ప్రాంతానికి మొగ్గుచూపుతున్నాయి. మెరుగైన కనెక్టివిటీతో పాటు అనుకూలమైన పర్యావరణంతో ఈస్ట్ హైదరాబాద్ పెట్టుబడికి సరైన వేదికగా నిలుస్తోంది. కొన్ని ప్రధాన రియల్ ఎస్టేట్ బ్రాండ్‌లు వృద్ధి అవకాశాన్ని చూశాయి. ఆయా కంపెనీల్లో భూమిని కొనుగోలు చేసిన వారి సంపద కూడా వృద్ధిలోకి వచ్చింది. ఇప్పటికే జేబీ ఇన్ఫ్రా లాంటి సంస్థలు కొత్త కొత్త ప్రాజెక్టులు తీసుకువచ్చి కస్టమర్ల మన్ననలు పొందుతున్నాయి .హైదరాబాద్‌విజయవాడ హైవే వెంట ఉన్న అన్ని గ్రామీణ ప్రాంతాలన్నీ కూడా వేగంగా పట్టణీకరణ వైపు అడుగులు వేస్తుండటంతో... వచ్చే ఐదారేళ్లలో హైదరాబాద్‌విజయవాడ మార్గం ఐటీ కారిడార్ తరహాలో ఇండస్ట్రీయల్ సర్క్యూట్ లాగా మారనుంది.



# అరవిందను అభినందించిన మాదిరి ప్రిథ్వీరాజ్

పటాన్ చెరు,విశాలభారతి

వండర్ కిడ్ రాళ్లపల్లి అరవింద, ఆ చిన్నారి తల్లిదండ్రులను బీఆర్ఎస్ యువనాయకుడు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ అభినందించారు. నాలుగేళ్ల వయసున్న ఈ చిన్నారి తన ప్రతిభతో రికార్డులు సృష్టిస్తోంది. పటాన్ చెరు పట్టణ పరిధిలోని నందన్ ప్రైడ్ కాలనీకి చెందిన ఈ చిన్నారి అత్యంత వేగంగా ఒక్క నిమిషంలో 200 హులా హూప్ స్పిన్స్ (నడుము చుట్టూ రింగ్ ను తిప్పడం) పూర్తి చేసింది. వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అనే సంస్థ ఈ చిన్నారి ప్రతిభను గుర్తించి ఇటీవల అవార్డు అందించింది. ఈ విషయం తెలుసుకున్న మాదిరి ప్రిథ్వీరాజ్ తన కార్యాలయానికి చిన్నారిని, ఆమె తల్లిదండ్రులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని అభినందించి, శాలువాలతో సత్కరించారు. అరవింద భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

## పేకాట స్థావరంపై దాడి

బాల్కొండ, విశాల భారతి

మోర్తాడ్ మండలంలోని దర్మొరా,గాండ్ల పేట్ రెండు గ్రామాల్లో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి 13 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు మోర్తాడ్ ఎస్సై విక్రమ్ తెలిపారు. దర్మొరా గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 8 మందిని పట్టుకొని వారి దగ్గర నుండి రూ.5930, గాండ్లపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 5 గురిని పట్టుకొని వారి దగ్గర నుండి రూ.77,800 స్వాదినం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.







# వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

- కాంగ్రెస్ నీలం మధు ముదిరాజ్
- ఘనంగా వడ్డే ఓబన్న జయంతి
- ఓబన్నకు నివాళులు అర్పించిన నీలం

పటాన్ చెరు,విశాలభారతి

ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. వడ్డే ఓబన్న 218వ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ లోని నీలం మధు క్యాంపు కార్యాలయంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బాల్య మిత్రుడిగా ముఖ్య అనుచరుడిగా, సేనాధిపతిగా చిన్న, సన్నకారు రైతులను వేధిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబావుట ఎగురవేసిన మహనీయుడు వడ్డే ఓబన్న అన్నారు.నేటి తరం ఆ మహానియుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంజలి దస్తగిరి, బీరాంగూడ కృష్ణ, వలేపు వెంకటేశ్, పిట్ల లక్ష్మణ్, రాజ్ కుమార్, శ్రీను, అభిరామ్, ఈశ్వర్, గోపాల్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట ఆశీర్వద సువార్త స్వస్థత సభలు రద్దు

- బిషప్ దుర్గం ప్రభాకర్ ను పరామర్శించిన ఫాస్టర్లు

సూర్యాపేట, విశాల భారతి

శాంతినగర్, సూర్యాపేట, బేతెస్థ మినిస్ట్రీస్, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ను శనివారం తన నివాసంలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, గౌరవ సలహాదారులు, చార్లెట్ హోం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు ల ఆధ్వర్యంలో పలువురు పాస్టర్స్ జిల్లా వ్యాప్తంగా వచ్చి బిషప్ దుర్గం ప్రభాకర్ ను పరామర్శించి ప్రార్ధించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నెల జనవరి తేది 12,13,14 ఆది, సోమ, మంగళవారం లలో మూడు రోజులు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో జరిగే ఆశీర్వద, సువార్త, స్వస్థత సభలకు పోలీస్ వారు సంక్రాంతి పండుగ ను చూపుతూ ఒక్కరోజు మాత్రమే పర్మిషన్ ఇవ్వడం చాలా బాధాకరం అని అన్నారు. ఇలాంటి సంఘటనలు గత 40, 50 సంవత్సరాలలో ఎప్పుడు జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తనకు ఫోన్లు చేసి దైర్యం చెప్పిన బిషప్స్, పాస్టర్స్, క్రైస్తవులందరు ప్రత్యక్షముగా, పరోక్షంగా ఫోన్ ద్వారా దైర్యం చెప్పిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ.. దేవుని చిత్తం అయితే మళ్ళీ గొప్పగా దేవున్ని మహిమ పరచటానికి మీటింగ్స్ ఏర్పాటు చేసుకుందామని ప్రార్ధన చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమం లో చివ్వేంల మండల అధ్యక్షులు రెవ గుగులోతు బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, పాస్టర్ ఉటుకూరి రాజు,రెవ. డా. పంది మార్క్,పాస్టర్ ధరవాత్ నాగు, శాంసంగ్ నాయక్,పాస్టర్ అపోలో, కేతేపల్లి మండలం అధ్యక్షులు రెవ. బల్లెం జీవ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ

- రాకేష్ డిగ్రీ కళాశాలలో గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట, విశాల భారతి

జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాకేష్ డిగ్రీ కళాశాలలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ రాం మూర్తి, గౌరవ అధ్యక్షులుగా కాంపాటి రాధాకృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చిత్తలూరు యాదగిరి గౌడ్, కోశాధికారిగా గుణగంటి వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏలుగూరి కిరణ్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు గా బెల్లంకొండ రామచంద్రం గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పబ్బతి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ రాంమూర్తి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా సూర్యాపేట జిల్లా లోనే గౌడ ఉద్యోగులు 800 మంది సభ్యత్వం కలిగిన అతి పెద్ద సంస్థ జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అని తెలిపారు. జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం రిటైర్డు ఉద్యోగులు ఉద్యోగుల సంక్షేమం కొరకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, గౌడ ఉద్యోగుల కొరకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో మద్యం దుకాణాలను గౌడ కులస్తులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. 4 డివిజన్ల పరిధిలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు సాయిబాబాగౌడ్, వెంకటయ్య గౌడ్, కనకమల్లు గౌడ్,తండు అంజయ్య గౌడ్ ,దేశగాని పాపయ్య గౌడ్, అల్లాడి సత్యనారాయణ గౌడ్, చికూరికృష్ణ గౌడ్, మండవ కృష్ణమూర్తి గౌడ్, సురభి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట కు చేరిన గోసంరక్షణ పాదయాత్ర

ఘనంగా స్వాగతం పలికిన భక్తులు

సూర్యాపేట, విశాలభారతి

గో రక్షణ, భూ రక్షణ మనందరి రక్షణ కోసం ఒక గోమాత తో సెప్టెంబర్ 27 నా కాశ్మీర్ లాల్ చౌక్ నుండి బాలకృష్ణ గురు స్వామి కాలినడకన బయలు దేరి 9 రాష్ట్రాలు దాటి జనవరి 11 వ తేదిన సూర్యాపేట పట్టణంకు రావడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణం లోని హిందూ బంధువులు అందరు వారికీ కొత్త బస్సు స్టాండ్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గురు స్వామి మాట్లాడుతూ గోవులను సంరక్షణ చేసే బాధ్యత ప్రతి ఒక్క హిందువుపైన ఉందన్నారు. నేడు భూమి పూర్తిగా నిస్సారమైపోయిందని గోమూత్రం గోమయ్యము మాత్రమే ఈ భూమిని సారవంతం చేయగలుగుతుందని, అంతరించిపోతున్న భూ సారము ను కాపాడితే ఈ భూమి సస్యశ్యామలంగా ఉంటుందని బాలకృష్ణ గురుస్వామి అన్నారు. గో రక్షణ, భూ రక్షణ మన దేశ రక్షణ చేయాలనుకునే ప్రతి భారతీయుడు నా యొక్క రిధి గోమాత తో నాలుగు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు, అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ లు, బి జే పి జిల్లా నాయకులు, చల్లమళ్ళ నర్సింహా, పాండు రంగా చారి, తన్నీరు వాసు, సీనియర్ గురుస్వాములు వంకాయలపాటి శంకర్, విరబ్రహ్మ చారి,, దూలం నగేష్ ఆధ్యాత్మిక వేదిక నాయకులు నాగవెల్లి ప్రభాకర్, కరుణాకర్ రెడ్డి, ఈగ దయాకర్, పబ్బతి వేణు మాధవ్,సోమయ్య, మొరిశెట్టి సత్యనారాయణ, శ్రీనివాస్, పాదయాత్ర భక్తులు సిద్దు, రాజవర్ధన్ రెడ్డి, ఆర్యా సతీష్, రాజు తన్నీర్ శారద, సాయి ప్రీతి, మణి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత అభయహస్తం జీవో విడుదల ఎంతో హర్షనీయం

- మిట్ట కోళ్ల సతీష్

సూర్యాపేట, విశాలభారతి



చేనేత కార్మికులకు అభయ హస్త పథకం జీవో విడుదల చేయడం ఎంతో హర్షనీయమని సూర్యాపేట పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షుడు మిట్ట కోళ్ల సతీష్ అన్నారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండు సమీపంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేసే స్థలంలో శనివారం తెలంగాణ పద్మశాలి సంఘం సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు మిట్ట కోళ్ల సతీష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మిట్ట కోళ్ల సతీష్ మాట్లాడుతూ చేనేత అభయ హస్త పథకం జీవోను విడుదల చేయడం చేనేత సంఘ కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ జీవో వలన ఎన్నో కుటుంబాలు ఉపాధి పొందుతాయని అన్నారు. ఈ జీవో విడుదల చేయడం వలన చేనేత కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రభుత్వానికి చేనేత సంఘం తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మిట్ట కోళ్ల మధు, యువజన సంఘ నాయకుడు రవి, ఉపాధ్యక్షులు ఓట వీరయ్య,సహాయ కార్యదర్శి పరకాల శ్రీనివాస్, కార్యదర్శి సంగిశెట్టి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.





# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అమీన్ పూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు ప్రారంభం

పటాన్ చెరు,విశాలభారతి

అమీన్ పూర్ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో కోటి రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, దానికి అనగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యమన్నారు. 8 లక్షల రూపాయల నిధులతో రెండు అంగన్వాడీ కేంద్రాలను రెనోవేట్ చేసిన కోకో కోల సంస్థను ఎమ్మెల్యే అభినందించారు. అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రధానంగా సీసీ రోడ్డు, యూజీడిలు, పార్కులు, తదితర అభివృద్ధి పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు యూసుఫ్ అలీ, కొల్లూరి మల్లేష్, నవనీత జగదీశ్వర్, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

చౌటుప్పల్, విశాలభారతి:

మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కొరకు కొన్ని కొత్త పథకాలు నేతన్న పొదుపు పథకం, నూతన భద్రతా మరియు నేతన్న భరోసా కార్యక్రమాలు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేనేత సహకార సంఘం ఇన్చార్జి గడ్డం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జిల్లా ఈశ్వరమ్మ కమిటీ సభ్యులు ఏలే భాస్కర్, గుర్రం వెంకటేశ్వర్లు, జిల్లా వెంకటేశం, గుర్రం రమాశంకర్, వర్కాల సత్యనారాయణ, నరేందర్, గడ్డం బాలయ్య, గంజి మార్కండేయ, పుట్టపర్తిని హరికృష్ణ, వడ్డేపల్లి వెంకటేశం, గంజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
12.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన చేనేత కార్మికులు

**దేవరుప్పల, విశాల భారతి**



దేవరప్పుల మండల కేంద్రంలో చేనేత కార్మికుల అధ్యక్షులు రచ్చ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు చేనేత కార్మికులకు తెలంగాణ చేనేత అభయ హస్త పథకం కింద తెలంగాణ నేతన్న పొదుపు, తెలంగాణ నేతన్న భద్రత, తెలంగాణ నేతలకు భరోసా, పథకాలను ప్రవేశపెట్టి ఆమోదించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ దేవూర్పుల మండల చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు.

# ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెట్టడం అప్రజాస్వామికం

**తొర్రూరు, విశాలభారతి:**




ప్రభుత్వ పాలన వైఫల్యాలపై ప్రశ్నించే గొంతుకలపై కేసులు పెట్టడం అప్రజా స్వామికమని మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆర్జీ టీవీ జర్నలిస్టు రాజ్ కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, సీనియర్ నేత డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావులతో కలిసి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను, సమాజంలోని లోటుపాట్లను సమాజానికి తెలియజేసే బాధ్యత జర్నలిస్టులపై ఉంటుందని, దానిలో భాగంగానే ఆర్జీ టీవీ జర్నలిస్టు రాజ్ కుమార్ ప్రభుత్వ వైఫల్యాలను వెలుగులోకి తీసుకువచ్చాడన్నారు. దాన్ని ఓర్చుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం దారుణమని తెలిపారు. నియోజకవర్గానికి చెందిన గిరిజన జర్నలిస్టు రాజ్ కుమార్ ను అరెస్టు చేయడంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధుల హస్తం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో అరాచకం రాజ్యమేలుతోందని, అన్యాయాన్ని ప్రశ్నిస్తే దాడులు, అక్రమాలపై నిలదీస్తే కేసులు, నిరసన తెలిపితే అణిచి వేయడం ఈ ప్రభుత్వంలో కనిపిస్తుందని తెలిపారు. అడుగడుగునా సీఎం రేవంత్ రెడ్డి నియంతృత్వ పోగడలతో పాలన సాగిస్తున్నాడని విమర్శించారు. సమాజానికి నాలుగో స్తంభమైన మీడియాపై ఆంక్షలు, కేసులు, అరెస్టులు ప్రజాస్వామ్య వాతావరణాన్ని దెబ్బ తీయటమేనన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పెద్ద వంగర మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,నాయకులు రామిని శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, శ్రీరామ్ సుధీర్, ఎన్నమనేని శ్రీనివాసరావు, రాయిశెట్టి వెంకన్న, జనార్ధన్ రాజు,కాలు నాయక్, స్వామి నాయక్, కుమారస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలలో సంక్రాతి ముగ్గుల పోటీలు

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

హయత్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ యాదగిరి ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగోలి పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతికి పల్లె స్త్రీలు ఎంతో ఆనందంగా ఈ రంగోలి కార్యక్రమంలో పాల్గొని అందమైన ముగ్గులు వేసి, అందులో గొబ్బెమ్మలు పెట్టి పల్లె సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకులు మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనాటి నుండి సాంప్రదాయకంగా వస్తున్న ఈ ముగ్గుల పండుగలో పిల్లలు, స్త్రీలు పాల్గొని వాళ్ల కళారూపాలు ఉట్టిపడే విధంగా ప్రకృతి సౌందర్యాన్ని రమణీయంగా రకరకాల ముగ్గుల ద్వారా తెలియజేస్తారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతరులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తిరుపతి తొక్కిసలాట మృతులకు నివాళులు

**సికింద్రాబాద్, విశాలభారతి:**

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట శుక్రవారం చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు, ఓయూ పీహెచ్డీ స్టూడెంట్ తలారి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తిరుపతి తొక్కిసాట ఘటన లో మృతి చెందిన మృతి చెందిన భక్తులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు.ఏపీ ప్రభుత్వం, టిటిడి అధికారులు వెంటనే రంగంలోకి దిగారని , చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. అలసత్వం వహించిన అధికారులపై చర్యలు చేపట్టారని గుర్తు చేశారు.ఈ ఘటనను ప్రభుత్వ తప్పిదంగా అపాదించారదని కోరారు. ఇప్పటికే టిటిడి పాలక మండలి పాలక మండలి మృతి చెందిన 6 భక్తులకు రూ 25 లక్షల సహాయం, వారి పిల్లలకు చదువు, కుటుంబ సభ్యులల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ,మరియు తీవ్రంగా గాయపడ్డా 2 భక్తులకు రూ 5 లక్షల చొప్పున మరియు గాయపడ్డ 31 మంది క్షతగాత్రులకు, రూ 2 లక్షల రూపాయల చొప్పున ఇస్తామని నిర్ణయం తీసుకుందని ఇది హర్షణీయం అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, చైర్మన్ నాయుడు ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో తిరుపతి దేవస్థానం అభివృద్ధికి, ఔన్నత్యాన్ని పెంపొందించటానికి, కృషి చేస్తున్నారని శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ ,మల్లికార్జున్, సాయి, శివ ,ప్రాణీత్, సాయికుమార్, అభినవ్ ,సాయి కుమార్,కొటేష్ , శ్రీకాంత్ ,అనిల్ , విష్ణు విద్యార్థులు పాల్గొన్నారు.




## జడ్పీ హైస్కూల్ స్వర్ణోత్సవ వేడుకలు

- స్వర్ణోత్సవాల సందర్భంగా క్రీడా పోటీలు

**పినపాక, విశాలభారతి :**

ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలకు నిర్వాహక కమిటీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా గత మూడు రోజులుగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. శనివారం క్రీడా పోటీలు ముగిశాయి. పురుషులకు వాలీబాల్ క్రికెట్ షటిల్ బ్యాట్మెంటన్, త్రీ కే రన్, మహిళలకు ముగ్గుల పోటీలతోపాటు, మ్యూ జికల్ చైర్, టెన్ని కాయిట్ క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం జరగబోయే స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా యాభై ఏళ్ల పదో తరగతి పూర్వ విద్యార్థులు, వారి కుటుంబాలు కలుసుకోబోతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి 4000 మంది హాజరుకానున్నట్లు తెలిపారు.



## ఆశా వర్కర్లకు చీరల పంపిణీ

**నేరేడుచర్ల, విశాలభారతి:**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతులు అందజేసిన చీరలను శనివారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,వైస్ చైర్మన్ అలక సరితలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆశా వర్కర్ల సేవలను గుర్తించి, చీరలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ వేమూరి నాగవేణి,మాజీ సర్పంచ్ కొనతం సత్యానారాయణ రెడ్డి,న్యాయవాది సుంకరి ప్రదీప్తి, సుబ్బారావు,పూర్ణ,తిరుపతమ్మ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణకారులపై పోలీసుల వేధింపులు సరైనది కాదు

**కోదాడ, విశాలభారతి:**

స్వర్ణకారులు, వెండి బంగారం వ్యాపారస్తులపై పోలీసుల వేధింపులు సరైనది కాదు అని విశ్వకర్మ సంఘం రాష్ట్ర నాయకులు కొండోజు నరసింహ చారి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బులియన్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన విశ్వకర్మ చైతన్య సభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్పొరేటు నగల షాపులు చిన్న వ్యాపారస్తులు స్వర్ణకారులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా తరుణంలో ఎప్పుడో బ్రిటిష్ వారు పెట్టిన చట్టాలతో దొంగ బంగారం రికవరీ పేరిట పోలీసులు స్వర్ణకారులను, వ్యాపారస్తులను వేధించడం మానుకోవాలి అన్నారు. చట్టాల్లో మార్పులు చేసి నిజంగా దొంగతనం చేసిన వ్యక్తి పట్టుబడితే అతని ఆస్తులు అమ్మి సొమ్ము రికవరీ చేయాలి లేనిపక్షంలో కఠిన శిక్షలు వేసి జీవితాంతం జైల్లో ఉంచాలి అన్నారు. ఈ సమావేశంలో స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు పోలోజు అంజి, బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రీనివాసరావు, కోదాడ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు డాక్టర్ అనంతరపు బ్రహ్మం, కందుకూరి ప్రదీప్, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ కంటే న్యాయం ముఖ్యమైంది

- అందరికి సమన్యాయం దక్కాలి
- ప్రొ హరగోపాల్

**సికింద్రాబాద్, విశాలభారతి:**

ప్రతిభ కంటే న్యాయం ముఖ్యమైందని, అందరికీ సమన్యాయం దక్కాలని, అన్యాయానికి గురైన వాళ్ళు ప్రశ్నిస్తే సమాజం చైతన్యవంతమవుతుందని ప్రొ. జి. హరగోపాల్ అన్నారు.శనివారం ఉస్మానియా యూనివర్సిటీ, ఠాగూర్ ఆడిటోరియంలో ప్రొఫెసర్ సి. కాశీం అధ్యక్షతన జరిగిన "ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభ"కి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పీడిత కులాల తరపున ఈ సభలో మాట్లాడటం నాకు దొరికిన గొప్ప అవకాశమని అన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఒక జడ్జిగా అన్ని కోణాల నుండి శాస్త్రీయంగా పరిశీలించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అనేది రాజ్యాంగబద్ధమైన అని చెప్పున్నానని అన్నారు. మాల, మాదిగలు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సమస్యను పరిష్కరించుకొని భవిష్యత్తు ఉద్యమాల నిర్మాణంలో క్రియాశీలకంగా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మరొక అతిథి ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం మాట్లాడుతూ. సమాన అవకాశాలు కల్పించడానికి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ఒక సాధనంగా ఉపయోగపడుతుందని, దానికి చట్టపరంగా, రాజకీయపరంగా ఉన్న ఆటంకాలను తొలగించి వర్గీకరణ అమలు అయ్యేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.మరొక ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని ఐక్య ఉద్యమాలకు పునాదిగా వర్గీకరణ ఉద్యమం పనిచేసిందని, ఈ వర్గీకరణ ఉద్యమం సూక్ష్మ స్థాయి సమస్యలను బయటకు తీసుకువచ్చిందని అన్నారు. వీలైనంత తొందరగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న, డా. కె. శ్రీనివాస్, డా. నందిని సిధారెడ్డి, విమలక్క, ప్రొ. సూరెపల్లి సుజాత, ప్రొ. భాంగ్య భూక్య, ప్రొ. ఈసం నారాయణ, ప్రొ. ఆరెపల్లి రాజెందర్, బూరం అభినవ్, గజవెల్లి ఈశ్వర్, వెంకట్ మారోజు, అన్ని జిల్లాల నుంచి ఉద్యోగస్తులు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఉత్సాహంగా రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

- కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు

**కోదాడ, విశాలభారతి:**

కోదాడలో రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు పట్టణంలోని స్థానిక తేజ పాఠశాల ఆవరణలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు హాజరై ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. కోదాడ ప్రాంతం నుంచి ఎంత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలో రాణిస్తున్నారని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో వారిని ప్రోత్సహిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. మొట్టమొదటిసారిగా రాష్ట్ర స్థాయి పోటీలను కోదాడలో పెట్టినందుకు జాతీయస్థాయి క్రీడాకారిని పోటీల నిర్వాహకులు పాలడుగు ఖ్యాతిని అభినందించారు. అనంతరం తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి మొదటిరోజు మొత్తం 120 మంది హాజరయ్యారని జూనియర్, సీనియర్ క్యాటగిరిలో బాయ్స్, గర్ల్స్ కు అదే విధంగా యూత్ విభాగంలో బాయ్స్, గర్ల్స్ కు పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. సాయంత్రం వేళా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి పాల్గొని మొదటిరోజు పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రాష్ట్ర నాయకులు మహబూబ్ జానీ, మేకల వెంకట్రావు, తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## దుగ్యాల సేవలు చిరస్మరణీయం

**తొర్రూరు, విశాలభారతి:**

మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ లు అన్నారు.మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు 4వ వర్ధంతిని పురస్కరించుకొని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి, హరిప్రసాద్ లు మాట్లాడుతూ బి ఏ ఎం ఎస్ చదివిన దుగ్యాల శ్రీనివాసరావు తొలినాళ్లలో వైద్యుడిగా సేవలు అందించారని, తదనంతరం రాజకీయాల్లో అడుగిడి పంథిని పిఎసిఎస్ చైర్మన్ గా రాజకీయాల్లో తొలి అడుగు వేశారన్నారు. 2004లో చెన్నూరు నియోజకవర్గ (ప్రస్తుత పాలకుర్తి) శాసనసభ్యుడిగా 13 రోజుల్లోనే అఖండ మెజారిటీతో గెలుపొంది కొత్త చరిత్ర లిఖించాడన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని తెలిపారు. తొర్రూరు ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ సివిల్ కోర్టు,గిరిజన తండాలకు, మారుమూల గ్రామాలకు రహదారుల ఏర్పాటు,వందల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత దుగ్యాలకే దక్కిందన్నారు. కార్యక్రమంలో దుగ్యాల అభిమానులు మిట్ట కోల లక్ష్మణ్, దేవరకొండ శ్రీనివాస్, బొమ్మర బోయిన వెంకన్న, తండా రవి,ఉమేష్, ఈశ్వర్, మురళి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం, 12.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి

**గొల్లగట్టు సాంస్కృతిక చరిత్రపై సెమినార్ లో వక్తలు**

**సికింద్రాబాద్, విశాలభారతి:**
ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో "గొల్లగట్టు సాంస్కృతిక చరిత్రపై సెమినార్ " ను శనివారం ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. సూర్యాపేట జిల్లా లోని గొల్లగట్టు లింగమంతుల జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని,పూర్తికాల చైర్మెన్,కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.జాతర సమయంలోనె పరిమితమైన నిధులు కాకుండ అధిక నిధులు కెటాయించి సంవత్సరం పొడవున మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గొల్లగట్టు జాతరపై అగ్రవర్ణాలు చేస్తున్న కుట్రలను మానుకొని అక్కడ యాదవుల ఆశ్రిత కులాలైన బైకాని వారిని ప్రభుత్వం గుర్తించాలని,వారికి ప్రభుత్వ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొ. కంచె ఐలయ్య షెఫర్డ్,ప్రొ. సింహాద్రి,ప్రొ. రామ్ షెఫర్డ్,ప్రముఖులు ,వట్టె జానయ్య యాదవ్( సూర్యాపేట కంటెస్టిన్ అభ్యర్థి ),క్యామ మల్లేష్ ( కంటెస్టిన్ ఎంపి ),గడ్డం శ్రీనివాస్ యాదవ్ , తెలంగాణ ఉద్యమ కారులు ప్రృధ్వీరాజ్ యాదవ్,MB క్రిష్ణ యాదవ్ ,కన్నెబోయిన రాము యాదవ్,సభాధ్యక్షులు నూకల మధు యాదవ్,మన అశోక్ యాదవ్,ఆర్ ఎన్ శంకర్,ఓయు జెఏసి నాయకులు నోముల శేష యాదవ్ ,బారి అశోక్ యాదవ్, కడారి రమేష్ యాదవ్,శ్రవణ్ యాదవ్,సిద్ధు యాదవ్,సాయి యాదవ్,యాదవ్ ఎంప్లయిస్,ప్రొఫెషనల్ అసోసియేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.




## కల్లూరులో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

**నేరేడుచర్ల, విశాలభారతి:**
నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చలసాని శ్రీనివాసరావు, చలసాని రాజీవ్ (ఎన్ ఆర్ ఐ ), హుజూర్ నగర్ సిఐ చరమందరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కల్లూరు గ్రామంలో నిర్వహించే కబడ్డీ పోటీలలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుండి కబడ్డీ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం కబడ్డీ పోటీలను చూసి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కల్లూరు గ్రామానికి వస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్, లచ్చయ్య, రామారావు, పట్టయ్య, మాధవరావు, సత్యనారాయణ, భాస్కరరావు, జ్యోతి బాబు, సురేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, వినోద్, హుస్సేన్, ప్రేమ్ కుమార్, గురవయ్య, హరికృష్ణ, భార్గవ్, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## విశాలభారతి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్, సందగళ్ల సతీష్ గౌడ్***

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని నూతన సంవత్సర విశాలభారతి దినపత్రిక క్యాలెండర్ ను చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్, సందగళ్ల సతీష్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాన్ని ప్రజలకు, ప్రభుత్వానికి, అధికారులకు మధ్య వారధిగా ఉండి నిష్పక్షపాతంగా వార్తలు తమ పత్రిక ద్వారా తెలియజేస్తున్న విశాల భారతి దినపత్రిక యాజమాన్యానికి,చౌటుప్పల్ విశాల భారతి దినపత్రిక పాత్రికేయులు తుమ్మల నాగరాజు రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తొర్పునూరి రవి గౌడ్, మలిగే మల్లేష్,ఎరుకల సాయి, శ్రీరామ్ యువసేన అధ్యక్షులు కిన్నె రవి,పబ్బతి శ్రీనివాస్ గౌడ్, పూసల లింగయ్య గౌడ్, మురళి, భాస్కర్, పాషా,ఆకుల లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం వేదిస్తున్న వ్యక్తిపై కేసు

**బాల్కొండ,విశాలభారతి**
అదనపు కట్నం కోసం వేదిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు భీమ్‌గల్ ఎస్సై మహేష్ తెలిపారు.ఎస్సై మహేష్ తెలిపిన వివరాలు....భీమ్‌గల్ మండలం చెంగల్ గ్రామానికి చెందిన తక్కురి లతిక కు నాలుగు సంవత్సరాల క్రితం తక్కురి నికేష్ తో వివాహం జరిగింది.సంవత్సర కాలం కాపురం సజావుగానే సాగింది. కాపురం సజావుగా జరుగుతున్న సమయంలో తక్కురి లతిక తన భర్త తక్కురి నికేష్ కు 7తులాల బంగారం ఇవ్వడంతో దానిని తాకట్టు పెట్టి ట్రాక్టర్ కొనుగోలు చేశాడు.తర్వాత సంవత్సర క్రితం నుండి భర్త ఇంటివారు అదనపు కట్నం తీసుకురమ్మని వేధిస్తున్నారని, కోనుగోలు చేసిన ట్రాక్టర్ ని అమ్మివేయాలని చూస్తున్నాడని అన్నారు.ఈ విషయంపై నాలుగురి సమక్షంలో మాట్లాడుకుందాం అని చెప్పిన వినడం లేదని తక్కురి లతిక ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలి

**శాలిగౌరారం, విశాలభారతి:**
ఆకారం గ్రామానికి చెందిన క్రీడాకారులకు గ్రామంలోని నిమ్మనగోటి బ్రదర్స్ క్రీడా దుస్తులను గ్రామానికి చెందిన నోముల సుధీర్ జ్ఞాపకార్థంగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మనగొట్టి బ్రదర్స్ పరమేష్,వెంకట్ నాగార్జున,నరేష్ లు మాట్లాడుతూ గ్రామంలోని క్రీడాకారులు జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే విధంగా నిరంతరం సాధన చేయాలని క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభను వెలికి తీసి ఉన్నంత స్థానంలో రాణించాలని క్రీడలతోని శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సూడానన్‌లో హడలెస్తున్న కరువు



సూడాన్ ఇటీవలి చరిత్రలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆకలి సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది. సుదీర్ఘమైన కరువుతో అల్లాడుతుంది. మానవతా సహాయం లేకుంటే వందల, వేల మంది ఆకలితో మరణించవచ్చు. ముగ్గురు పిల్లలలో ఒకారు తీవ్రమైన పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారు. "కరువు మానవ బాధ యొక్క అత్యంత తీవ్రమైన వ్యక్తీకరణ. ఇది మనుగడకు అవసరమైన వ్యవస్థలు, వనరుల వినాశకరమైన పతనాన్ని సూచిస్తుంది" అని ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపిసి) తాజా నివేదిక పేర్కొంది. ఐపిసి కరువు సమీక్షా కమిటీ తాజా నివేదిక సూడాన్ లో కనీసం ఐదు ప్రదేశాలలో కరువు పరిస్థితులు ఉన్నాయని సూచిస్తున్నాయి. వీటిలో ఉత్తర డార్ఫూర్ లోని స్థానభ్రంశం శిబిరాలు, దక్షిణ కోర్డోఫాన్ లోని పశ్చిమ నుబా పర్వతాలు ఉన్నాయి. రాబోయే నెలల్లో మరో ఐదు ప్రాంతాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని గుర్తించారు. ఇది కేవలం ఆహారం లేకపోవడం మాత్రమే కాదు, ఆరోగ్యం, జీవనోపాధి, సామాజిక నిర్మాణాలను తీవ్రంగా విచ్ఛిన్నం చేస్తుంది. మొత్తం సమాజాలను నిరాశా నిస్పృహలో ఉంచుతుంది. భద్రతా పరిస్థితులు అనుమతించిన ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం వ్యవసాయానికి మద్దతు ఇచ్చినప్పటికీ, కొనసాగుతున్న సంఘర్షణ వ్యవసాయ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగించింది. రైతులు పొలాలను విడిచిపెట్టాల్సి వచ్చిందని, పంటలను కొల్లగొట్టారని లేదా నాశనం చేశారని నివేదిక తెలిపింది. నిర్వాసిత కుటుంబాలు, ముఖ్యంగా జనావాసాలు, ప్రభుత్వ భవనాలలో ఉన్నవారు పంట యొక్క ప్రయోజనాలకు దూరంగా ఉన్నారు.

**క్షీణిస్తున్న ఆహార భద్రత:**
ఐపిసి ఫేజ్ 4 (ఎమర్జెన్సీ) లో 81 లక్షల మంది, ఫేజ్ 5 (విపత్తు) లో 6,38,000 మంది ఉన్నారు. ఫేజ్ 3 (సంక్షోభం) లో 1.59 కోట్లకు పెరిగింది. ఐపిసి ఫేజ్ 3 క్లిష్టమైన ఆహార అంతరాలు లేదా సంక్షోభ వ్యూహాలపై ఆధారపడటం ద్వారా గుర్తించబడుతుంది. ఫేజ్ 4 తీవ్రమైన పోషకాహార లోపం లేదా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనే స్థితిని కలిగి ఉంటుంది. ఫేజ్ 5 ఆకలి, మరణంతో పాటు తీవ్రమైన పోషకాహార లోపంతో కరువును సూచిస్తుంది. ఐపీసీ ప్రకారం దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఆహారం, పౌష్టికాహారం అందుబాటులో క్షీణిస్తుండటంతో సూడాన్ లో ఆహార భద్రత పరిస్థితి వేగంగా క్షీణించడంపై సెక్రటరీ జనరల్ ఆందోళన వ్యక్తం చేశారు.

**దీనికి కారణం:**
సూడాన్ దేశంలో ప్రస్తుత పరిస్థితికి కారణం అధికారం, పలుకుబడి కోసం ఇద్దరి వ్యక్తుల మధ్య ఆధిపత్య పోరు. వీరిలో ఒకరు సుడానీస్ మిలటరీ అధిపతి జనరల్ అబ్దెల్ ఫత్తా బుర్హాన్ కాగా మరొకరు ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్‌కు అధిపతిగా ఉన్న మహ్మద్ హమ్దాన్ దగాల. ఈ ఆధిపత్య పోరు ఏప్రిల్ 2023లో పెద్ద ఎత్తున సంఘర్షణగా మారి సూడాన్ పౌరులు తీవ్ర కరువు కోరల్లో చిక్కడానికి కారణమయింది. క్రూరమైన సంఘర్షణ కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి పారిపోయేలా చేసింది. జూన్ 2024 నాటికి స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య దాదాపు 1.2 కోట్లకు చేరుకుంది. ఈ సంఘర్షణ ఈ పరిస్థితులను మరింత తీవ్రతరం చేసింది. దాదాపు వీరి సంఖ్య సూడాన్ జనాభాలో (2.50 కోట్ల ) సగానికి పైగా అవసరంలో ఉన్నారు. ఈ సంఘర్షణలో కనీసం 15,500 మంది మరణించారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. గత ఇరవై నెలల నుండి జరుగుతున్న విధ్వంసకర సంఘర్షణ, పెరుగుతున్న ప్రజల స్థానభ్రంశం, నిధులలో అంతరాయంతో పాటు మానవతా సహాయం అందుబాటుపై వీరి తీవ్రమైన ఆంక్షలు మూలంగా సూడాన్‌లోని పంట ఉత్పత్తి ప్రాంతాలైన డార్ఫర్, కోర్డోఫాన్, ఖార్టూమ్, అల్జజీరా ప్రాంతాలలో అత్యంత ఘోరమైన కరువు తాండవిస్తుంది. వ్యాపార మార్కెట్లు, మానవతా సహాయ గిడ్డంగులను దోపిడీ చేయడం ఆహార కొరతకు మరింత దోహదం చేసింది. సంఘర్షణ మూలంగా సూడాన్లో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది. ఊహాతీతమైన నిష్పత్తిలో ఆకలి సంక్షోభం ఉంది. సూడాన్ తీవ్ర స్థాయిలో ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ప్రతిరోజూ లక్షలాది ప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది ప్రజలకు తగినంత ఆహారం అందుబాటులో లేదు. వ్యవసాయోత్పత్తిపై ప్రభావం చూపుతోంది. వేలాది మంది రైతులు మరణిస్తున్నారు. ఆహార వ్యవస్థలు దిగజారాయి.ఆహార మార్కెట్లు ఖాళీగా ఉంటున్నాయి. అధిక ఆహార ధరలు, తక్కువ కొనుగోలు శక్తి మానవతా అవసరాలను పెంచుతున్నాయి. పంటలు పండించగల ప్రజల సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఇంధన ధర పెరుగుతోంది. దక్షిణ సూడాన్‌లో అవసరాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజల ఆదాయాలపై ప్రభావం చూపింది. సుడాన్ "బ్రెడ్‌బాస్కెట్", అల్ జాజిరా రాష్ట్రానికి సంఘర్షణ విస్తరించడం వలన ఐదు లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు.

**ప్రస్తుత పరిస్థితి:**
ఈ సంఘర్షణసూడాన్ జనాభాలో దాదాపు పావు వంతు అంటే సుమారు 1.2 కోట్లకు పైగా ప్రజలను వారి ఇళ్ల నుండి తరిమివేసింది. సూడాన్ సంఘర్షణకు ముందే దీర్ఘకాలిక రాజకీయ అస్థిరత, ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా 1.58 కోట్ల మందికి మానవతా సహాయం అవసరమైంది. విపరీతమైన వాతావరణ షాక్‌లు, సామాజిక, రాజకీయ అశాంతి, పేదరికం, ఆకలి, పెరుగుతున్న ఆహార ధరల కారణంగా సుడాన్ ఇప్పటికే మానవతా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రస్తుతం ఇది ఆహార అభద్రతను మరింత తీవ్రతరం చేసింది. అంతర్జాతీయ మానవతా చట్టాలను కూడా దేశ నలుమూలల విస్మరిస్తూ జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భీకర పోరు కొనసాగిస్తున్నారు. పౌరులు అధిక సంఖ్యలో మరణించారు. అనేక మంది గాయపడ్డారు. లైంగిక హింస విపరీతంగా ఉంది. ఆరోగ్య సంరక్షణ, విద్యా సౌకర్యాలతో సహా అవసరమైన మౌలిక సదుపాయాలు శిథిలావస్థలో ఉన్నాయి. పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం సహా అత్యవసర సేవలు నిలిచిపోయిన నేపథ్యంలో కలరా వంటి ప్రాణాంతక వ్యాధులు కూడా వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి.

**తక్షణమే యుద్ధ విరమణ అవసరం:**
2025లో సూడాన్ సంక్షోభం, పొరుగు దేశాలపై దాని ప్రభావం మరింత పెరగకుండా నిరోధించడానికి, ప్రాణాలను కాపాడటానికి శత్రుత్వాన్ని తక్షణమే నిలిపివేయాల్సిన అవసరాన్ని గుటెరస్ నొక్కి చెప్పారు. శాశ్వత కాల్పుల విరమణ ద్వారా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి పార్టీలను దగ్గర చేయడానికి, మానవతా చర్యలకు నిధులను పెంచడానికి తక్షణ అంతర్జాతీయ మద్దతు, సహకారాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు. తక్షణమే యుద్ధ విరమణ చేస్తేనే సంక్షోభం తీవ్రతరం కాకుండా నిరోధించవచ్చని ఐపీసీ నివేదిక స్పష్టం చేసింది. ముఖ్యంగా సంఘర్షణ ప్రాంతాలలో సురక్షితమైన, అంతరాయం లేని స్థిరమైన మానవతా ప్రాప్యతను పునరుద్ధరించాలని, బహుళ రంగాల మానవతా సహాయాన్ని గణనీయంగా పెంచాలని పిలుపునిచ్చింది. అలాగే, తీవ్రమైన పోషకాహార లోపానికి చికిత్సను పెంచాలని, బలహీనమైన కుటుంబాలు తమను తాము నిలబెట్టుకోవడంలో సహాయపడటానికి ముఖ్యమైన వ్యవసాయ సహాయాన్ని అందించాలని, అలాగే ప్రతిస్పందన ప్రయత్నాలను మెరుగుపరచడానికి విశ్లేషించని ప్రాంతాల్లో ఆహార భద్రత, పోషకాహార సర్వేలను నిర్వహించాలని పిలుపునిచ్చింది.




**జనక మోహన రావు దుంగ**
ఫోన్: 8247045230

## విజయవాడ జాతీయ రహదారిలో వాహనాల కోలాహలం

**సొంత ఊర్లకు బాట పట్టిన ప్రజలు**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంత ఊర్లకు వెళ్లే జనంతో విజయవాడ జాతీయ రహదారి కిటకిటలాడుతుంది, హైదరాబాద్ నుండి పల్లె బాట పట్టిన జనం శుక్రవారం మధ్యాహ్నం నుండి మొదలైన వాహనాల రద్దీ విజయవాడ నేషనల్ హైవే 65 మీదుగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు బయలుదేరాయి. శనివారం కూడ అదే వాహనాల రద్దీతో హయత్ నగర్,పెద్ద అంబర్ పేట్, అబ్దుల్లా పూర్ మెట్, బాట సింగారం,పోచంపల్లి నగర శివారు ప్రాంతంలోని జాతీయ రహదారి పై ఏపి వైపు వెళ్లే వాహనాలు బారులు తీరాయి, పెద్ద అంబర్ పేట్ ఆవుటర్ రింగ్ రోడ్డు



నుండి బట్టసింగారం వరకు వాహనాలు నెమ్మదిగా సాగాయి రోడ్డు వెంట ఉన్నటువంటి హోటల్లు టీ పాయింట్లు రద్దీగా కనిపించాయి.



## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఎస్ఐ సృజన్ కుమార్**

**దేవరుప్పల,విశాలభారతి:**
దేవరుప్పుల మండలం, మన్ పహాడ్ చెక్ డాం నుండి దాదాసాహెబ్ కాలనీకి చెందిన ఎండి కాశీం టాక్టర్ ఓనర్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పక్కా సమాచారంతో దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ప ట్టుకొని ట్రాక్టర్ ను సీజ్ చేశారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ డ్రైవర్లను హెచ్చరించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# cinema updates



## జనవరి 17 నుంచి ప్రారంభం




టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. గత ఏడాది దేవర సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు తారక్. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా వరల్డ్ వైడ్‌గా రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్‌తో తారక్ సినిమా చేయబోతున్నాడు. #NTRNeel గా రానున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.ఈ క్రమంలోనే మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీ షూటింగ్‌ను సంక్రాంతి అనంతరం జనవరి 17 నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలుస్తుంది. కర్ణాటకలోని మంగళూరులో ఈ మూవీ షూటింగ్ తొలి షెడ్యూల్ స్టార్ట్ అవ్వనున్నట్లు ఇందులోనే ఎన్టీఆర్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు 7 నెలలలో ఈ సినిమా షూటింగ్‌ని కంప్లీట్ చేసి వచ్చే ఏడాది సంక్రాంతి లోపు సినిమాను తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

## ఆ నొప్పులు సరదాగా ఉంటాయి..!



టాలీవుడ్ హీరోయిన్ సమంత.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. తనకు సంతోషం కలిగినా, బాధ కలిగినా.. ప్రతీ విషయాన్ని ఆమె తన అభిమానులతో సోషల్ మీడియాలో పంచుకుంటుంది. అలానే తాజాగా సమంత సోషల్ మీడియాలో పోస్టు చేసింది.ఇటీవల తాను చికెన్ గున్యా వ్యాధి బారిన పడినట్లు సమంత తెలిపింది. అయితే ప్రస్తుతం ఆ వ్యాధి నుంచి కోలుకుంటున్నట్టు ఆమె వెల్లడించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్న ఓ వీడియోను సమంత్ షేర్ చేసింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పులు నుంచి కోలుకోవడం అనేది చాలా ఫన్‌గా ఉంటుందంటూ ఆ బ్యూటీ రాసుకొచ్చారు. సమంత త్వరగా కోలుకోవాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు.గతంలో సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. ఖుషి మూవీ టైమ్‌లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె తెలిపింది. అప్పట్నుంచి తన ఆరోగ్యం క్షీణించిందని చెప్పింది. మయోసైటిస్ చికిత్స కోసం మెడిసిన్స్, ఆయుర్వేదం, భూటాన్‌లో ప్రకృతి వైద్యం ఇలా రకరకాల పద్ధతుల్ని సమంత ప్రయత్నించింది.



## నటుడు అజిత్ షాకింగ్ నిర్ణయం

తమిళ అగ్ర నటుడు అజిత్ తన అభిమానులకు షాక్ ఇచ్చాడు. తాను రేస్ పోటీలు పూర్తయ్యేవరకు సినిమాలకు దూరంగా ఉండబోతున్నట్లు వెల్లడించాడు. అజిత్‌కు కారు రేసింగ్ అంటే చాలా ఇష్టమన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే 'అజిత్ కుమార్ రేసింగ్' అనే పేరుతో ఒక టీంను ఏర్పాటు చేశాడు. అయితే అజిత్ ప్రాక్టీస్ చేస్తున్న కార్ రేస్ ఈ నెల జనవరి 12న ప్రారంభం కానుంది. దుబాయ్ వేదికగా జరుగనున్న ఈ రేసింగ్ పోటీలు రెండు రోజులు జరుగనుండగా.. దీనికోసం డై అండ్ నైట్ శ్రమిస్తున్నాడు. ఇటీవలే ప్రాక్టీస్ రేస్‌లో భాగంగా అజిత్ నడుపుతున్న కారు యాక్సిడెంట్ కూడా అయ్యింది. ఈ ప్రమాదంలో కారు బాగా దెబ్బతిన్నప్పటికీ అజిత్‌కి ఎటువంటి గాయాలు కాకుండా బయట పడ్డాడు. అయితే ఈ రేసు రేపు జరుగతుండగా..తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఒక కారు రేసింగ్ టీం ఓనర్‌గా ఉన్న నేను రేసింగ్ సీజన్ మొదలయ్యే వరకు ఎలాంటి సినిమా కాంట్రాక్ట్‌పై సంతకం చేయనని చెప్పారు. అక్టోబర్ నుంచి మార్చి వరకు నటించాలనేది ప్లాన్ అని.. ఇప్పడు తాను డ్రైవర్‌గానే కాకుండా టీమ్ ఓనర్‌గా కూడా రేసింగ్ టీంలో భాగమవ్వాలని భావిస్తున్నట్లు అందుకే రేసింగ్ పోటీలు పూర్తయ్యేవరకు సినిమాలకు దూరంగా ఉండబోతున్నట్లు వెల్లడించాడు. అజిత్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన విడా ముయార్చి సినిమాతో పాటు గుడ్ బ్యాడ్ అగ్లీ అనే సినిమాలో నటిస్తున్నాడు. విడా ముయార్చి సంక్రాంతి రాబోతున్నట్లు ప్రకటించి కొన్ని కారణాల వలన వాయిదా పడింది. మగిల్ తిరుమేని దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో అజిత్ సరసన త్రిష నటిస్తుంది. మరోవైపు గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాను అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

## హీరోలని దేవుడి లాగా కోలుస్తారు

'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సినిమా విడుదల అప్పడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పకోచ్చింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.